
# థేంక్యూ డార్లింగ్

ఇచ్ఛాపురపు జగన్నాథరావు



గోపాలరావు కూరతో అన్నం కలుపుకుని ఒక్క ముద్దతిని మిగిలినది పక్కకినెట్టి మంజులవేపు చూశాడు.

"ఏమయిందండీ? కూర బాగాలేదా?" అంది మంజుల.

"కూరకేం బ్రహ్మాండంగా ఉంది. ఎటొచ్చీ దానిలో ఉప్పుకూడా వేసి ఉంటే తినగలిగేవాడిని" అన్నాడు రావు.

"అయ్యయ్యో! ఉప్పువెయ్యడం మరిచిపోయాను కాబోలు!" అంది మంజుల బాధపడిపోతూ.

"అలాగే. అనుమానంగా ఉంది మంజూ! అయినా శుభమా అని నేను పెద్ద పనిమీద ప్రయాణం పెట్టుకున్నప్పుడు హటాత్తుగా నువ్వు ఏదీ మరిచిపోకుండా వంట చేసేసేవనుకో! జస్ట్- అనుకో. అసంభవమైన విషయమే అయినా నాకు శకునం బాగుండదు— పెరుగు తే!

మంజుల బరువుగా లోపలికి వెళ్ళి పెరుగుగిన్నె తెచ్చింది. పెరుగు గట్టిగా లేదు.

"అసలు తోడుపెట్టావా?" అన్నాడు గోపాలరావు.

"పెట్టెవుంటానండి!" అంది మంజుల.

"అవునవును!.... నీకు మరుపనేది లేదుగా!" అన్నాడు రావు. అతనికి చాలా కోపంగావుంది.

"ఏమిటోనండీ! ఎంత ప్రయత్నించినా పొరపాటు జరిగిపోతూనే ఉంటుంది. మీకు ప్రమోషను వొస్తుందన్నారుగా! రాగానే ఒక వంట మనిషిని పెట్టుకుందాం. మీ కిలాటి కష్టాలు రావు. సారీ!" అంది మంజుల.

ప్రమోషను మాట వినగానే మంజుల మీది కోపం తారస్థాయిని అందుకుంది.

"రాస్కెల్స్!" అన్నాడు చెయ్యి కడుక్కుంటూ.

"ఎవరండీ?" అంది మంజుల.

"ఎవరు కాదు అని అడుగు!- నాలుగేళ్ళకిందట నేనుచేసిన పొరపాటు అతి జాగ్రత్తగా జ్ఞాపకం ఉంచుకుని జనరల్ మేనేజరుగా నక్క వర్మగాడిని ప్రమోట్ చేద్దామని అనుకుంటున్నారు. తెలుసా?" అన్నాడు రావు మంటగా.

"తెలీదండీ! వర్మగారి మిసెస్ చాలా మంచి మనిషి" అంది మంజుల.

"దానికీ దీనికీ సంబంధం ఏమిటి?"

"ఏమీలేదు లెండి.... మీరు ఎప్పుడొస్తారు?"

"వెళ్ళినపని సవ్యంగా అయిపోతే- గురువారం మధ్యాహ్నం ఫ్లయిట్‌లో. లేదా శుక్రవారం...."

"మీ సూట్‌కేస్ రడీగా ఉంది."


"ఒకసారి చూస్తాను."

రావు లేచివెళ్ళి సూట్‌కేస్‌లో అన్నీ తీసి చూశాడు. మంజుల ఏవీ మరిచిపోలేదు.

ఇంక కొద్ది నిముషాలలో ఎయిర్ పోర్టుకి వెళ్ళడానికి కారు రావాలి. ఆ ఆలోచన రాగానే బయట కారు హారన్ వినిపించింది. బహుశా ఆ హారన్ తన కోసం ఇంటిముందు మోగడం ఇదే చివరిసారి అన్న ఆలోచన వొచ్చింది అతనికి.

అతను టై సరిచేసుకుని జాకెట్ భుజం మీద వేసుకుని డైనింగ్ రూములోకి వెళ్ళాడు. మంజుల భోజనంముగించి టేబుల్ సర్దుతూంది.

"మంజులా! నీకొక ముఖ్యమైన విషయం చెప్పాలి" అన్నాడు రావు.




"ఏమిటండీ?" అంది మంజుల.

"ఈ కవరు చూడు. దీని మీద అడ్రసు చూడు—మా మేనేజింగ్ డైరెక్టరుది"

మంజుల కవరు తీసికొని పరీక్షగా చూసింది.

"బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకి ఇది నువ్వు పట్టికెళ్ళి ఎమ్. డీ. సెక్రటరీకి ఇచ్చెయ్యాలి"

"అతనెవరండీ? ఎక్కడ ఉంటాడు?"

"అతను కాదు- ఆవిడ. మిసెస్ రామన్. ఆఫీసులో రెండో ఫ్లోరులో ఎవరినడిగినా చెప్తారు."

"నేనే వెళ్ళాలా?" అంది మంజుల భయంగా.

"అవును. ఆ మైసుకి నువ్వే ఉత్తరం ఇవ్వడం చాలా ముఖ్యం, మరిచిపోకు.."

"అలాగే!" అంది మంజుల, కవరు బీరువాలో దాచుతూ.

"ఈలోపున ఈ మాట ఎవరితోనూ అనవొద్దు"

మంజుల తల ఊపింది.

ఆమెకి మరొకమారు హెచ్చరిక చెప్పి రావు వెళ్ళి కారులో కూర్చున్నాడు. ఎయిర్‌పోర్టు చేరే వరకూ అతను కళ్ళు మూసుకుని ఆలోచనలో పడ్డాడు. రెండు రోజుల నించి అతను అలిసిపోయి ఉన్నాడు. డైరెక్టర్ల మీటింగులో త్యాగి ఒంట్లో బాగుండలేదని తప్పించుకుని వాళ్ళ ప్రశ్నలకి జవాబు చెప్పే బాధ్యత అంతా గోపాలరావు మీద వొదిలేశాడు. తెరవెనక ఉండి సహాయం మాత్రం చెయ్యవలసిన గోపాలరావుకి హటాత్తుగా తలమీద పడిన ఆ బాధ్యత చాలా బరువైన మాట నిజమే. అప్పటికే చాలా వరకు వాళ్ళకి మంచి సమాధానాలేఇచ్చినా అతనికి బాగా తెలియని విషయాల మీద ప్రశ్నలకి అతను సరిగ్గా సమాధానం చెప్పలేకపోయాడు.

"కేరళలో మన సరుకు అమ్మకం రెండుశైల్లినలభై శాతం పడిపోయింది ఎందుకని?"

త్యాగి అప్పుడు కొచ్చిన్నూ త్రివేంద్రమూ వెళ్ళాడు. పేరుకిమాత్రం సదికుందిని కలుసుకున్నాడు. వారం తిరిగి తిరిగి వొచ్చేశాడు. సతీమణితో వెళ్ళి కేప్ కొమరిన్‌చూసి దారిలో శుచీంద్రంలో ఆంజనేయస్వామివారికి అర్చన చేసుకుని వొచ్చానని చెప్పేడు. ఏదో రిపోర్టు తయారుచేసి గోపాలరావుని చూడమన్నాడు. దాని సారాంశం ఆ పతనానికి కారణం తెలియలేదని అంతే. ఏదో చెప్పి స్పష్టమైన కారణాలు లేవు అని గోపాలరావు చెప్పగానే డైరెక్టర్ల ముఖాలలో అసంతృప్తి కనిపించింది. విన్నగాక మొన్న నాలుగో ఛాన్సులో బి కాం. డిగ్రీ తీసుకున్న అనూప్ మాత్రం రావుకి బాధ్యతలు తెలియలేదని అంటూ చాలా మాటలు అన్నాడు. మిగిలినవాళ్ళు అక్కడక్కడా అనూప్‌కి మాటసాయం చేశారేగాని రావుని వెనక వేసుకుని

రాలేదు. ఒకసారి అలాగ కించపరచటం మొదలయ్యాక వేరు వేరు విషయాలలో మిగిలినవారు చిత్తం వొచ్చినట్టు మాటలన్నారు. ఈ ఉద్యోగానికి రాజీనామా ఇవ్వాలని ఆ నిమిషాలలో గోపాలరావు నిర్ణయించుకున్నాడు. ఆ నిర్ణయం గంట గంటకీ బలపడుతూవొచ్చింది.

బొంబేలో కొంతకాలంనించి త్రిపాఠీ పేరు మారుమ్రోగుతోంది. అతను ఈ సంవత్సరంలో రెండు బట్టల మిల్స్ కొని వాటిమీద కోటిన్నరరూపాయిలు ఖర్చు చేస్తున్నాడట. అప్పటికే అతను పాత స్టీలు మిల్లు ఒకటి. మోటర్ పార్టుల ఫ్యాక్టరీ ఒకటి శిధిలావస్థలో ఉండగా కొని ఆరు నెలలు తిరగకుండా వాటిని చాలా వున్నతమైన స్థితికి తీసుకొచ్చాడు. ఆ త్రిపాఠీ తనని అక్కడికి రమ్మనీ తన గ్రూప్‌లో చేరమనీ సంవత్సరం నించి సూచనలు చేస్తున్నాడు. తన కంపెనీ పనిమీద వెళ్ళినప్పుడు ఒకసారి చాలా చిక్కు ప్రశ్న రావడమూ, ఫలితంగా త్రిపాఠీని కలియడమూ దానికి నాంది- అప్పటికి త్రిపాఠీకి ఇంత పెద్ద పేరూ అదీ లేవు. అంచాత చాలా ధైర్యంగా అతనితో వాదించి తగువులో పడ్డ వ్యవహారాన్ని తమ కంపెనీకి అనుకూలంగా పరిష్కారం చేయగలిగాడు రావు. రెండు లక్షల చిల్లర లాభం రావడమే కాక తమ యూనిటెక్స్ కంపెనీకి త్రిపాఠీ ఇంటర్నేషనల్ కన్సర్న్స్‌కి మధ్య వ్యాపారాలు బాగా ఎక్కువ అవడానికి అదే నాంది. ఆ రోజే త్రిపాఠీ రావుని తమ కంపెనీలో చేరమన్నాడు. ఆ రోజు రావు తల ఊపి నవ్వుతూ ధన్యవాదాలు చెప్పి ఊరుకున్నాడు. ఆ తరవాత వాళ్ళూ వీళ్ళూ త్రిపాఠీ మాటలని తనకి చేర వేస్తూనే వున్నారు. ఏ రోజయినా సరే రావు అక్కడికి వొచ్చేస్తే సరాసరి జనరల్ మేనేజరుగా చేరవొచ్చునని హామీ ఒక వారం క్రిందట త్రిపాఠీ కొడుకు మదరాసు వచ్చినప్పుడు పిలిచి చెప్పేడు. అప్పుడు రావుకి పెద్ద ఆలోచన రాలేదు. అవసరం వొచ్చినా అవసరం తీరిపోయినా మనిషిని పూర్తిగా నాశనం చేసే అలవాటు త్రిపాఠీకి వుంది అని దానికి తార్కాణంగా చాలామంది వున్నారనీ రావు వినడమే దానికి కారణం.

కానీ డైరెక్టర్ల మీటింగు తరవాత రావు ఆలోచన మారిపోయింది.

అంత అవమానం భరించి యూనిటెక్స్‌లో వుండటం కన్నా రిస్కు తీసుకుని త్రిపాఠీ దగ్గర చేరడమే నయమని అతనికి అనిపించింది. అదీకాక కోరుకుని కోరుకుని తీసుకున్న తనని వాళ్ళు నిర్దయగా బలి తీసుకుంటారన్నది అతనికి అసందర్భంగానూ, పిరికి ఆలోచనగానూ కనిపించింది.

ఈ సందిగ్ధ సమయంలోనే పెద్ద టెండరొకటి పెట్టడానికి బొంబే పంపడం జరిగింది. ఇంతకు ముందు అతను కొన్ని టెండర్ల వ్యవహారంలో చాకచక్యం చూపించడమే దానికి కారణం. కాని త్యాగి ఆరోగ్యం బాగులేక అతన్ని పంపిస్తున్నామని వాళ్ళు అన్నారు.

త్యాగి చాలా ఆరోగ్యంగా వున్నాడని రావుకి తెలుసును. డైరెక్టర్లందరికీ ఇచ్చిన డిన్నర్‌లో అతను మస్తుగా తిని తాగి చాలా ఉత్సాహంగా ఉండడం అతను స్వయంగా గమనించాడు. డిన్నర్‌కి




Location Courtesy: Taj Residency, Bangalore (Taj Group of Hotels – India)

Main Stockists for Andhra Pradesh:
COASTAL FIBRE PRODUCTS
3-5-340/d, Narayanaguda Near Water Tank
HYDERABAD Tel: 223435

APRC/TCL/5484.

వెళ్ళాలని లేకపోయినా రావుకి తప్పలేదు. అతను అందరినీ జాగ్రత్తగా గమనించాడు. వాళ్ళందరూ రావుమీద ఏదో కుట్ర పన్నుతున్నారనీ-. జరుగుతున్నది దానిలో ఒక భాగమేననీ అతనికి అనిపించింది. అతని కోపం తారస్థాయి అందుకున్నది.

అందుకే ఆ మర్నాడు రాత్రి త్రిపాఠీకి ఫోన్ చేశాడు.

త్రిపాఠీ ఆనందంగా ఆహ్వానించేడు మంగళవారం అతని పుట్టినరోజుట. ఆ రోజే చేరిపొమ్మన్నాడు. అంత తొందర వొద్దనీ నెలరోజులనోటీసు ఇచ్చి వొస్తానని రావు చెప్పినా త్రిపాఠీ వినలేదు. బుధవారం నించీ సరికొత్త అంతర్జాతీయ వ్యాపారం మొదలుపెడుతున్నాడుట. దానికి రావు తన కుడిభుజంగా ఉండాలిట

సోమ మంగళ వారాలలో చెండరు పని ముగుస్తుంది. అది వొచ్చినా రాక పోయినా ఫరవాలేదు. కాని తన కంపెనీకి చివరిసేవగా ఆ పని ముగించి మంగళ వారం సాయంత్రం అక్కడ జాయిన్ అయిపోయి రెండురోజులు ఉండి తిరిగి వొచ్చి భార్యని తీసుకుని వెళ్ళిపోదామని అతను నిర్ణయించుకున్నాడు. అందుకే రిజిగ్నేషన్ ఉత్తరమూ దానితో బాటు తనకి జరిగిన అవమానాలని గురించి మేనేజింగ్ డైరెక్టరుకి ఒక ఉత్తరమూ స్వయంగా టైపుచేసి కవర్లోపెట్టి అదిసరిగ్గా బుధవారం అందేలాగమంజులతో ఏర్పాటు చేశాడు రావు. బొంబే నించి వచ్చాక స్వతంత్రుడిగా ఆఫీసుకి వెళ్ళవచ్చును. రెండు చోట్ల ఒకేసారి ఉద్యోగంలో వుండడం నేరమే కాక తన కాంట్రాక్టుకి కూడా విరుద్ధం. వళ్ళుమండి యూనిటెక్స వాళ్ళు కోర్టుకి ఎక్క వచ్చును. అందుకే రావు అన్ని జాగ్రత్తలు తీసుకున్నాడు.

విమానం టేకాఫ్ చేయగానే రావు కళ్ళుమూసుకుని పదినిముషాలు విశ్రాంతి తీసుకున్నాడు. మంజుల మరిచిపోకుండా ఆ కవరు సకాలంలో అందచేస్తుందా అన్న ప్రశ్న మెరుపు మెరిసినట్టు అతనికి తెలివి తెప్పించింది.


మరిచి పోవడం మంజులకి అలవాటు. ప్రతి రోజూ ఏదో ఒకటి మరిచి పోతూనే వుంటుంది. ఈ రెండున్నర సంవత్సరాలలోనూ ఆ విషయం అతనికి ఎంతగానో అలవాటు అయిపోయింది. చివరికి అది సాధారణమైన విషయమై పోయి రావు పట్టించుకోడం మానేశాడు.

ఇవాళ కూరలో ఉప్పు వెయ్యలేదు. వేరే ఆలోచనల్లో సతమతమై పోతూన్న తనకి ఉప్పు కలుపుకోవచ్చునన్న ఆలోచన రాలేదు, మంజులకీ రాలేదు. ఏ విషయంలోనయినా కిందా మీదా పడితే మంజులకి మరుపు మరీ ఎక్కువయి పోతుంది.

ఒకసారి మంజుల పుట్టింటికి వెళ్ళింది.

ఆమె తండ్రికి ఒంట్లో బాగాలేదని చూడడానికి.

ఆ మర్నాడు వచ్చేస్తానని టెలిఫోను చేసింది. కానీ ఆరోజు ఆమె వొచ్చే సమయానికి ఇంటిలో వుండడు కనుక వర్మ గారి ఇంట్లో తాళం ఇచ్చి వెడతానని



రావు రెండు సార్లు ఫోనులో చెప్పాడు.

మంజుల ఇంటికొచ్చింది. మూడు గంటలకి.

అతను ఏడవుతుంటే చేరేడు. ఆమె వరండాలో కూర్చుంది. చుట్టూ సామాన్లు.

"ఏమిటిది?" అన్నాడు తాళం తీస్తూ.

మంజులకికన్నీటిపర్యంతం అయింది.

"శర్మగారి ఇల్లు మరిచిపోయానండీ!" అంది నీరసంగా లోపలికొస్తూ.

"శర్మగారు కాదు—వర్మగారు! పోనీ నాకు టెలిఫోన్ చెయ్యలేకపోయావా?" అన్నాడు బాధగానూ కోపంగానూ అతను.

"మీ నంబరు తెలీదండీ!"

అంతే.

అలా అని తెలివితక్కువ మనిషికాదు మంజుల. డిగ్రీ తీసుకుందనే కాదు— చాలా విషయాలలో రావుకి మంచి సలహాలు ఇస్తూ ఉంటుంది. కాని అలాగ ఎన్ని ఎన్నో మరుపు సందర్భాలు!

రావుకి గుండె ఝల్లుమంది. కాని ఈసారి మంజుల పొరపాటు చెయ్యదని అతనికి అనిపించింది. అవసరం కొద్దీ చిన్నవీ పెద్దవీ పనులు చేస్తే ఆమె మరిచి పోకుండా చేసిన సందర్భాలు జ్ఞాపకం తెచ్చుకున్నాడు అతను. అంచేత ఫరవా లేదని తనకి తాను కొంత ధైర్యం చెప్పుకున్నాడు.

బంగారు భవిష్యత్ మీదికి అతను ఆలోచనలని మళ్ళించాడు. బొంబేలో ఉండాలనీ త్రిపాఠీ లాటి పెద్దవాడి దగ్గర మెప్పు పొంది ఇంకా ఇంకా బాధ్యతా, ఆదాయం ఉండే ఉద్యోగాలు చెయ్యాలనీ అతనికి ఎప్పటినించో ఉన్న కోరిక సఫలమై గంటల్లో తీరబోతోంది. ముందర కొంత పిరికితనంనించీ కొంత యూనిటెక్స్‌వాళ్ళ మీద విశ్వాసంనించీ వాళ్ళ ఆఫీసర్లు కాదనడమూ మంచిదే అయింది. తనని తాను చవక చేసుకుని వాళ్ళు పిలవగానే వెడితే మర్యాద తగ్గేది. కాని ఇప్పుడలాగ కాదు....

విమానం దిగి సూట్‌కేసుతో బయటికి వెళ్ళి తిన్నగా హోటలుకి చేరాడు. అక్కడ అతని కోసం ఒక మెసేజి వుంది. అది మెహతా నించి. రాగానే టెలిఫోను చెయ్యమని. మెహతా అంటే త్రిపాఠీకి కుడిచెయ్యిగా చాలా మంది చెప్పారు.

రూముకి చేరగానే మెహతాకి ఫోన్ చేశాడు. మెహతా ఎక్కడికో వెళ్ళారట-రాగానే చెపుతానంది సెక్రటరీ.

ఇద్దరు ముగ్గురు పాత మిత్రులకి టెలిఫోను చేసి టెండరు వ్యవహారం గురించి పునాదులు వేసిన తరవాత విశ్రాంతి కోసం పడుకుని మళ్ళీ రేపు సాయంత్రం నించి జరగబోయే నాటకాన్ని గురించి ఆలోచనల్లో జారుకున్న గోపాలరావు తలుపు తట్టినది విని లేచి వెళ్ళాడు. మెహతా వొచ్చాడు.

అతనికి స్వాగతం చెప్పి కుశల ప్రశ్నలు వేశాడు రావు.

తమ కంపెనీలోకి రావు ఎప్పుడో వచ్చి ఉండాల్సిందనీ ఇప్పటికయినా మంచి పని చేసున్నాడనీ అభినందించి మెహతా అసలు విషయానికి వచ్చాడు. రేపటి టెండర్‌లో త్రిపాఠీకికూడా ఇంట

రెస్తు వుందిట. కొత్త కంపెనీలో చేర బోయే శుభ సందర్భంలో రావు చెయ్య గలిగినది అతను సూచించాడు.

ఈ సూచన రావుకి నచ్చలేదు.

రేపు సాయంత్రందాకా తనవిశ్వాసం పాత కంపెనీ వాళ్ళది. కారణం ఏదయినా వాళ్ళు తనని నమ్మి ఇక్కడికి పంపేరు. అదీకాక గతంలో తనకి చాలా సార్లు పాత కంపెనీ ఉపకారాలు చేశారు. అను కోని ఇంక్రిమెంట్లు ఇచ్చారు- ఎగ్రి మెంటులో లేకపోయినా ఇల్లు ఇచ్చారు. చాలా స్వేచ్ఛ ఇచ్చారు. ఈ మధ్య కొద్ది రోజుల్లో వాళ్ళు కొంత అవమానకరంగా ప్రవర్తించడమూ తనని కాదని వర్మకి ప్రమోషను ఇవ్వదలచడము తనకి కోపం తెప్పించాయి. అందుకే అక్కడి నించి చెయ్యడు. అది త్రిపాఠీకి నచ్చకపోతే....

మర్నాడు సాయంత్రం టెండరుపని అతి చాకచక్యంగా ముగించి ఆ రాత్రి త్రిపాఠీ ఆహ్వానం మీద అతని ఇంటికి వెళ్ళేడురావు. టెండరు విషయంలో తనకి వీళ్ళు పరీక్ష పెట్టేరనీ అందులో తానే గెలిచాననీ అతనికి చాలా నమ్మకంగా ఉంది.

రావు చేరేసరికి త్రిపాఠీ ఇంట్లో అంతా చాలా హడావిడిగా ఉంది. మనిషికి హద్దు లేని డబ్బు ఉండి దానికి తగిన కోరికలు ఉంటే ఎలాగ ఉండాలో అలాగ ఉంది అక్కడి దృశ్యం.

అతన్ని ఎవరో రిసీవ్ చేసుకుని కొంచెం దూరంలో నిలబడిన త్రిపాఠీ దగ్గరికి తీసికెళ్ళారు. చేతిలో వున్న బుకే ఇద్దరిముగ్గురుతో పరిచయం అయింది.

వాళ్ళు ఉద్యోగాలు చేస్తూన్నా తన కన్నా చాలా వున్నతులు. వాళ్ళు మాట లాడే తీరూ గ్లాసు మీద గ్లాసు డ్రింక్సు తాగుతున్న రెండు మూడు గంటలు అలాగే నిలబడి వాళ్ళలో వాళ్లు అనేక వ్యాపార విషయాల గురించి, చాలా విజ్ఞానంతో చర్చించడమూ రావుకి చాలా ఆశ్చర్యంగా వుంది అరగంట నిలబడి తర వాత అతను వెళ్ళి ఒక సోఫాలో కూర్చున్నాడు. త్రిపాఠీ మాటలతో అతని మన సంతా అల్లకల్లోలం అయింది ఇక్కడనుంచి వెళ్ళిపోవాలని వుంది. కాని అది త్రిపాఠీకి అమర్యాద. వుంటే తనకి అమర్యాద. అందరిలాగే తానూ చెయ్యి కాలీ లేకుండా తాగుతూ పన్నెండు దాకా గడిపి డిన్నర్ పేరున ఏదో తిని త్రిపాఠీకి గుడ్‌నైటు చెప్పి హోటలుకి తిరిగి వచ్చాడు. త్రిపాఠీ అతన్ని ఉండమని అనలేదు. లాంఛనంగా 'థ్యాంక్యూ ఫర్ కమింగ్' అన్నాడు. అంతే.

అదంతా ఒక్కసారి తలచుకుని వెంటనే మరిచిపోయి రెండునిద్రమాత్రలు వేసుకుని పడుకున్నాడు రావు. రాత్రి రెండు దాటేక అతనికి నిద్ర పట్టింది.

అందుకే లేచేసరికి ఉదయం పదకొండయింది. అదీ టెలిఫోను పిలుపుకి.

మెహతా మాట్లాడుతున్నాడు.

"ఎలా ఉన్నారు? రాత్రి పార్టీ ఎలా ఉంది?" అని అడిగాడు.


ఇంకా నిద్ర విడలేదు. బరువుగా ఏదో చెప్పాడు రావు.

"మీ కొక శుభవార్త చెప్పాలని పిలిచాను- నిన్నటి టెండరు కాన్సిల్ చేశారు. మళ్ళీ నోటీసు ఇస్తున్నారట. మీ శ్రమ వృధా అయినందుకు విచారంగా వున్నా ఆ పేరునయినా మీరు మళ్ళీ మాకు దర్శనం ఇస్తారని మా ఆశ."

"ధన్యవాదాలు" అన్నాడు రావు. సంభాషణ ముగిసింది. త్రిపాఠీ ఈ మాత్రం సాధించేడన్న మాట! కాని రావుకి తన పని నిర్వర్తించిన సంతృప్తి కలిగింది. మళ్ళీ తనతో ఉద్యోగం మాట ఎత్తడు త్రిపాఠీ. అదీ మెహతా మాటలు స్పష్టం చేశాయి.

నాలుగు చోట్లకి ఫోను చేశాడు రావు.

మెహతా నిజమే చెప్పాడు. కాని




వెళ్ళాలని నిర్ణయంచేసుకున్నాడు. కాని నీతి తప్పి ఇలాగ యూనిటెక్స్‌వాళ్ళని మోసం చెయ్యడానికి అతని మనస్సు అంగీకరించ లేదు.

కాని అతని మాటలు వినేందుకు మెహతాకి టైములేదు. "కొంచెం ఆలో చించండి! త్రిపాఠీగారికి ఈ డబ్బు లెక్క లేదు. కాని కొన్ని కారణాల వల్ల ప్రిస్టేజీ కోసం ఈ టెండరు కొట్టాలని ఆయనకి కోరిక కలిగింది. అంతే! ఆయన జన్మ దినానికి మీరిచ్చే బహుమతి అనుకోండి" అన్నాడు లేచి బయలుదేరుతూ.

అతను వెళ్ళేలోపున ఈ విషయం త్రిపాఠీకి తెలియదన్న విషయం రాబట్టేడు రావు. అతని ఆలోచనలు ఒక్కసారి మారేయి. కాని ఆలోచించి ఆలో చించి ఒక నిర్ణయం తీసుకున్నాడు. ఈ టెండరులో తాను ఏమీ అన్యాయం ఇచ్చి శుభకాంక్షలు చెప్పిన రావుతో కర చాలనం చేస్తూ "మీరు బర్త్‌డే గిఫ్ట్ లేకుండానే వచ్చారు" అన్నాడు త్రిపాఠీ.

రావు కొంచెం ఆశ్చర్యపడ్డాడు.

"మీరు మా మనిషి అనే మమతలో నేను మరొకలాగ అనుకున్నాను. పద కొండు తరవాత మాటలాడుకుందాం వెళ్ళి ఎంజాయి చెయ్యండి" అన్నాడు త్రిపాఠీ.

రావుకి అంతా బోధపడినట్టు వుంది. ఏమి బోధపడనట్టూ వుంది. వెళ్ళి ఒక టేబిల్‌దగ్గర నిలబడ్డాడు. బేరర్ వొచ్చి అత నిని అడిగి డ్రింక్ చేసి ఇచ్చాడు. సిప్ చేస్తూ రావు అందరినీ గమనించసాగాడు. వేషభాషలలో అందరూ తన కంటె చాలా పెద్దవారే. తెల్లటి పంచెలో కమీజులో వేసుకున్న వారు కూడా మెర్సిడేస్‌లో నించి దిగి అస్తులిచ్చిన రాజసంతో ఉట్టి పడుతోన్నట్టే కనిపిస్తున్నారు.

పూర్తి నిజం చెప్పలేదని బోధపడ్డాక అతనికి మరి కొంత ధైర్యం వచ్చింది. త్రిపాఠీ నిజస్వరూపం తెలియడం కూడా రావుకి మనశ్శాంతి ఇచ్చింది.

మళ్ళీ ఫోను మోగింది.

త్యాగి మాట్లాడుతున్నాడు. ముందర విషయం బోధపడలేదు కాని ఒక్కసారి నిద్రమత్తు వొదిలిపోయింది అతనికి. ఆ ఉదయమే రావుకి ప్రమోషను ఎప్రూవ్ చేశారనిసాయంత్రానికికాగితాలు సంతకం అవుతాయనీ త్యాగి చెప్పి "మీరు అన్ని పరీక్షలకీ నిలబడ్డారు. నా బాధ్యతలన్నీ మీకు అప్పగించి నేను మా అబ్బాయి దగ్గరికి వెళ్ళి కెనడాలో ఉండిపోతాను. అయామ్ వెరీ హేపీ" అన్నాడు త్యాగి.

ఏం చెయ్యాలో ఈ ఆనందం ఎలాగ అనుభవించాలో తెలియలేదు రావుకి.

కాఫీ ఆర్డరు చేసి తాగేడు.

అతని బుర్రలో మెరుపులాటి ఆలోచన. ఆ ఉత్తరం....మరొక్క గంటలో మంజుల పట్టికెళ్ళి ఇచ్చేస్తుంది.అది చేరితే ఇంక ప్రమోషను మాట అలాగ ఉంచి ఉద్యోగమైనా మిగలదు.

ఇంటికి లైటినింగ్ కాల్ బుక్ చేశాడు.

"సారీ. నో రిప్లైయి"

అరగంట తరువాత మళ్ళీ ప్రయత్నించాడు. లాభంలేదు. మంజుల వ్యవధి ఉండగానే బయలుదేరి వెళ్ళిపోయిందన్న మాట!

అతని ఆనందమూ ఉత్సాహముఒక్కసారి మాయమయాయి.

ఎమ్. డి. సెక్రెటరీతో మాటలాడి ఆ ఉత్తరాన్ని ఆపవొచ్చు అనే ఆలోచన అతనికి వొచ్చింది. కాని ఆ సెక్రెటరీని ఆలాంటి పనికి ఒప్పించడం ఎవరితరమూ కాదు. ఆల్సేషియన్ అన్న బిరుదు ఆవిడకి ఊరికేనేరాలేదు,

రెండుగంటలవనే అయింది.

ఇంకచేసేది ఏమీలేదు.

తానే మంజులని ఎన్నోసార్లు ఆమె మతిమరపుకి విమర్శించడం అతనికి పదే పదే జ్ఞాపకంవొస్తోంది. ఈ ఒక్కసారి మరిచిపోయి ఉంటే ఎంత బాగా ఉండేది! కాని, ఆమె ఈసారి మరిచిపోదు. ఆరోజు వంట పాడయినందుకే బాధపడిపోయింది.

అతనికి ఉన్న చిన్న ఆశ త్వరగా కరిగిపోయింది.

ఎలాగో ఆ సాయంత్రం ఫ్లయిట్‌లో వెళ్ళి ఇంటికి చేరేడు.

వీధి తలుపు సరిగ్గా వెయ్యలేదు. తోసుకుని లోపలికి వెళ్ళాడు.

మంజుల ఏదో పుస్తకం చదువుకుంటూ అతన్నిచూసి ఆశ్చర్యపడి "మీరు ఇవాళ వస్తారనుకోలేదు...." అంది.

రావుకి చాలా టెన్షన్‌గా ఉంది.

"ఆ ఉత్తరం—ఇచ్చేశావా?" అన్నాడు.

గిల్టీగా చూసింది మంజుల. "అది రేపుకదా?" అంది.

అంతే అతను మంజులని చేతుల్లోకి తీసుకుని ముద్దుపెట్టుకున్నాడు. అతనలాటి పనిచేసి చాలాకాలం అయింది. ఎంత కాలం అయిందో ఆమెకి జ్ఞాపకంలేదు.

ఆమెకి జ్ఞాపకం ఉన్నదల్లా ఆకవరులో ఉన్న కాగితాలమీద అతను రాసినది. అలాటి ఉత్తరంవాళ్ళకిచేరకూడదని ఆమెకి అనిపించి అంతదూరమూ వెళ్ళినా ఆ కవరు తిరిగి తేవడం అంతే.

అదీ మరిచిపోయింది మంజుల. ఆ క్షణాలలో వాళ్ళ పెళ్ళి అయిన కొత్త రోజులు జ్ఞాపకం వొస్తున్నాయి మరి అందుకని.

*

భారతదేశంలో అత్యధికంగా అమ్ముడుబోతున్న తివాచీలు

modfloor
carpets

MJF మహాజన్స్ ఫర్నిషింగ్

112, కరన్ ట్రేడ్ సెంటర్, (ఎస్.డి.రోడ్)సరోజినిదేవి రోడ్,సికింద్రాబాద్-500003
'సాగర్ వ్యూ' దోమల్ గూడా, హైదరాబాద్-500 029
ఫోన్లు : 22 44 25 / 22 31 36 / 74177

సంప్రదాయ సైజుగల తివాచీలపై పండుగ సందర్భమున ప్రత్యేక సదుపాయము.
నాణ్యమైన తివాచీలతో మీ గృహములను. ఆఫీసులను. దుకాణములను అందముగా అలంకరించండి.